quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక www.quicktodaynews.com

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 259 | గురువారం 12 జూన్ 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8



### నేడు ఇటలీ పర్యటనకు

## ప్రధాని మోడీ

**జీ7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని**

న్యూఢిల్లీ,జూన్12 :మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించాక మోదీ తొలి విదేశీ పర్యటన ఖరారైంది. జీ7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి.. గురువారం ప్రధాని మోదీ ఇటలీ వెళ్లనున్నారు . జూన్ 13 నుంచి 15వరకు మిగతా 2వ పేజీలో..



## టెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్,జూన్ 12 క్విక్ టుడే : తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టెట్ ఫలితాలను విడుదల చేశారు. టీజీ టెట్ 2024 ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. టీజీ టెట్-2024 పేపర్-1కు 57,725 మంది అర్హత సాధించగా, పేపర్-2కు 51,443 మంది మిగతా 2వ పేజీలో..



### అక్టోబర్‌లో

## గ్రూప్-1 మెయిన్స్

హైదరాబాద్, జూన్12 క్విక్ టుడే : గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను టీఎస్‌పీఎస్సీ విడుదల చేసింది. అక్టోబర్ 21వ తేదీ నుంచి 27 వరకు మెయిన్స్ పరీక్షలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ మీడియంలలో మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. మిగతా 2వ పేజీలో..



### ఢిల్లీలో నీటి ట్యాంకర్ల

## మాఫియా

**అధికారుల అలసత్వంపై సుప్రీం ఆగ్రహం**

న్యూఢిల్లీ,జూన్12 : దేశ రాజధాని నగరం దిల్లీ నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రజలు నీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ట్యాంకర్ మాఫియా కట్టడికి, నీటి వృథాను అరికట్టడానికి ఆప్ నేతృత్వంలోని దిల్లీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. హిమాచల్ ప్రదేశ్ నుంచి మిగులుజలాలు విడుదల కోరుతూ అరవింద్ కేజీవ్రాల్ ప్రభుత్వం చేసిన అభ్యర్థన నేపథ్యంలో మిగతా 2వ పేజీలో..


# విచారణ పొడిగింపు

## కాళేశ్వరంపై విచారణ పక్రియ కొనసాగుతోంది

**సరైన ఆధారాల కోసమే అఫిడవిట్ దాఖలు**

**నిర్మాణం, డిజైన్, మెంటేనెన్స్ గురించి పూర్తి వివరాలివ్వండి**

**ఏజెన్సీలను అదేశించిన జస్టిస్ చంద్ర ఘోష్**



హైదరాబాద్, జూన్12 క్విక్ టుడే : కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంపై విచారణ పక్రియ కొనసాగు తోంది. ప్రాజెక్ట్‌లో జరిగిన అవకతవకలపై జస్టిస్ చంద్ర ఘోష్ కమిటీ విచారణ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పటికే ప్రాజెక్టును సందర్శించిన కమిటీ.. ఇప్పుడు విచారణను వేగవంతం చేసింది. ఈనేపథ్యంలో కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ చంద్ర ఘోష్ మాట్లాడుతూ.. ఈరోజు ఏజెన్సీలతో సమావేశం అయ్యాము. వాళ్లను అఫిడవిట్ ఫైల్ చేయమని చెప్పానని, గ్రౌండ్ రిపోర్ట్ తెలుసుకోవాలని అఫిడవిట్ ఫైల్ చేయమన్నాని ఆయన తెలిపారు. టైం బౌండ్ గురించి ఏజెన్సీలు అందరూ చెప్తున్నారు. ప్రభుత్వం విధించిన సమయంలో ప్రాజెక్టు అందించామని అన్నారని, ఎజెన్సీలను నిర్మాణం, డిజైన్, మెంటేనెన్స్ గురించి పూర్తిగా ఇవ్వాలని అదేశించానన్నారు జస్టిస్ చంద్ర ఘోష్.ఏది చెప్పినా, ఎవరూ కమిషన్ కు చెప్పినా ప్రతిదీ రికార్డు రూపంలో ఉండాలని, ఈ నెలాఖరు లోపు అఫిడవిట్ రూపంలో సమాధానం ఇవ్వాలని అదేశించామని ఆయన తెలిపారు. ఎవరి ఆదేశాల మేరకు నులు జరిగాయి అనేది రికార్డు రూపంలో సమాధానం వచ్చాక వాళ్లను కూడా పిలుస్తామని, సరైన ఆధారాల కోసమే అఫిడవిట్ దాఖలు చేయమని చెప్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు వచ్చిన వాళ్ళతో అఫిడవిట్ వచ్చాక ఇతర వ్యక్తులను కూడా పిలుస్తానని, కొంతమంది అధికారులు స్టేట్ లో లేరు. వాళ్లను కూడా విచారణ చేస్తామన్నారు చంద్ర ఘోష్. విజిలెన్స్, కాగ్ రిపోర్టులు అందాయి.వాళ్లను కూడా విచారణ చేస్తామని, తప్పుడు అఫిడవిట్ ఫిల్ చేస్తే మాకు తెలిసిపోతుందన్నారు.



## భారీ అగ్నిప్రమాదం

**కువైట్‌లో భవనంలో ఎగిసిపడ్డ మంటలు**

**41 మంది భారతీయులు సజీవ దహనం**

**కువైట్ మృతుల కుటుంబాలకు మోడీ సంతాపం**

కువైట్,జూన్12 : కువైట్ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఓ భవనంలో మంటలు చెలరేగడంతో 43 మంది సజీవ దహనమయ్యారు. మృతుల్లో 10 మంది మరణించగా.. వారిలో ఐదుగురు భారతీయులు ఉండగా.. వారంతా కేరళకు చెందినవారుగా తెలుస్తోంది. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. కువైట్ లోని అహ్మదీ గవర్నరేట్ లోని మంగాఫ్ బ్లాక్ లో 6 అంతస్తుల భవనంలో మంటలు చెలరేగాయి. నివేదికల ప్రకారం మృతుల్లో ఐదుగురు మలయాళీలు ఉన్నారు. మరో 40 మంది గాయపడ్డారు. అక్కడి కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 4.30 గంటలకు లేబర్ క్యాంపులోని కింది అంతస్తులోని ఒక వంటగదిలో మంటలు చెలరేగాయి. అవి క్రమంగా అపార్ట్మెంట్ లోని అన్ని గదులకు వ్యాపించాయి. కొందరు ప్రాణాలను దక్కించుకునేందుకు అగ్నిప్రమాదాన్ని గమనించి మిగతా 2వ పేజీలో..



### ఒడిశాలో సీఎంగా

## మోహన్ చరణ మాఝి

**ప్రమాణ స్వీకారం చేసిన తొలి గిరిజన నేత**

**ఇద్దరు ఉప ముఖ్యమంత్రులకు అవకాశం**

**హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు**

**కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సిఎం నవీన్ పట్నాయక్**

భువనేశ్వర్, జూన్12 : ఒడిశాలో బిజెపి ప్రభుత్వం కొలువుదీరింది. నూతన ముఖ్యమంత్రిగా మోహన్ చరణ మాఝి ప్రమాణస్వీకారం చేశారు. దీంతో రాష్ట్రంలో భాజపా తరఫున తొలి సీఎంగా రికార్డు సృష్టించారు. ఆయనతోపాటు ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన కనక్ వర్ధన్ సింగ్‌దేవ్, మిగతా 2వ పేజీలో..

## రైతుబంధు సంగతేంటి?

**పథకం ఉంటుందా..ఉండదా చెప్పాలి**

**రైతుబంధు నిధులు ఇస్తారా ఇవ్వరా**

**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి డిమాండ్**



హైదరాబాద్,జూన్12 క్విక్ టుడే : ఈ వానాకాలం నుండి రైతుభరోసా పథకం కింద ఎకరాకు రూ.7500 పథకం అమలు చేయాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతుకు 'భరోసా' ఉన్నట్లా లేనట్లా అని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎన్నికల ప్రచారం మీద ఉన్న సోయి విధి, విధానాల రూపకల్పన మీద ఉండదా అని ప్రశ్నించారు. ఏడు నెలల నుండి ముఖ్యమంత్రి, మంత్రులకు తీరిక లేదా? ఏ పథకం గురించి అడిగినా ముఖ్యమంత్రి, మంత్రులు.. దెయ్యానికి భయపడి వెనకటికి గోడల మీద 'ఓ స్త్రీ రేపురా' అని రాసి ఉండే కథను వినిపిస్తున్నారు. డిసెంబరు 9న రూ.15 వేల రైతు భరోసా అన్న మిగతా 2వ పేజీలో..



### పేదలు, వయనాడ్ ప్రజలే..

## నాకు దేవుళ్లు

**ప్రధానిలా తనని ఏ దేవుడు గైడ్ చెయ్యడం లేదు**

**ఏఐసీసీ అగ్రనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ**

వయనాడ్,జూన్12 : 2024 లోక్ సభ ఎన్నికల్లో కేరళలోని వయనాడ్ నియోజకవర్గం నుంచి గెలిపించినందుకు కేరళ ఓటర్లకు ఏఐసీసీ అగ్రనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కృతజ్ఞతలు చెప్పారు. కేరళలోని మలప్పురంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. రాహుల్ గాంధీ వయనాడ్ నుంచే కాకుండా ఉత్తర్ ప్రదేశ్ లోని రాయ్ బరేలి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. దీంతో అతను వయనాడ్ లేదా రాయ్‌బరేలిలో ఒక స్థానాన్ని వదులుకోవాల్సి ఉంటుంది. అయితే ఆ విషయంపై రాహుల్ గాంధీ స్పందించారు. తన డైలమాలో ఉన్నానని.. వయనాడ్, రాయ్ బరేలిలో ఏ నియోజకవర్గాన్ని మిగతా 2వ పేజీలో..

### జీవో 317 పై క్యాబినెట్

## సబ్ కమిటీ సమావేశం

**దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు లోకల్ స్టేటస్**

హైదరాబాద్,జూన్12 క్విక్ టుడే : జీవో 317 పై ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం అయ్యింది. ఈ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో కమిటీ చైర్మన్, రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహా, సభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను సబ్ కమిటీ ప్రకటించింది. వాటిలో ముఖ్యమైనవి. ఈ కమిటీ సమావేశంలో మిగతా 2వ పేజీలో..




### ఆ భూమి ఎమ్మెల్యే

## మల్లారెడ్డిది కాదు

**సుచిత్ర సర్వేనంబర్ 82లో భూమిపై నివేదిక**

**మేడ్చల్ కోర్టుకు సమర్పించిన రెవెన్యూ అధికారులు**

హైదరాబాద్,జూన్12 క్విక్ టుడే : బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లా రెడ్డికి భారీ షాక్ తగిలింది. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82లో ఉన్న 33 గుంటల స్థలం మల్లారెడ్డి కాదని రెవిన్యూ అధికారులు తేల్చారు. మిగతా 2వ పేజీలో..



## ఏపీలో చంద్రోదయం

**ఆంధ్రప్రదేశ్‌లో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం**

**సీఎంగా చంద్రబాబు ప్రమాణం**

**పవన్ కళ్యాణ్, లోకేశ్ తదితరుల ప్రమాణం**

**ప్రమాణం చేయించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్**

**హాజరైన ప్రధాని మోడీ, అమిత్ షా, గడ్కరీ తదితరులు**

**కార్యక్రమంలో మార్మోగిన చంద్రబాబు, టిడిపి నినాదాలు**

విజయవాడ,జూన్12 క్విక్ టుడే :: ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గత ఎన్నికల్లో అతిపెద్ద విజయం సాధించిన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నూతన ముఖ్యమంత్రిగా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చంద్రబాబుతో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. అనంతరం మంత్రులతో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో సభా ప్రాంగణం జై చంద్రన్న నినాదాలతో మార్మోగిపోయింది. తెదేపా నేతలు, కార్యకర్తలు తమ స్థానాల్లోనే నిలుచుని చప్పట్లతో అభినందనలు పలికారు. ప్రమాణ స్వీకారం అనంతరం ప్రధాని మోదీతో పాటు వేదికపై ఉన్న పలువురు అతిథులు చంద్రబాబుకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, రామ్మోహన్‌నాయుడు, చిరాగ్ పాసవాన్‌తో పురంధేశ్వరి, మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే, మాజీ గవర్నర్ మిగతా 2వ పేజీలో..

# ఏపీలో చంద్రోదయం

మొదటి పేజీ తరువాయి..

తమిళసై, మాజీ సిఎం పన్నీరు సెల్వం తదితరులు కూడా హాజరయ్యారు. పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు జాతీయ నాయకులు హాజరయ్యారు. సినీ ప్రముఖులు చిరంజీవి, రజనీకాంత్ దంపతులు, రామ్‌చరణ్ తదితరులు వచ్చారు. చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రులుగా ప్రమాణం చేశారు. చంద్రబాబుతో పాటు మరో 24 మంది చేత గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. మంత్రివర్గ కూర్పులో భాగంగా జనసేన నుంచి ముగ్గురు, భాజపా నుంచి ఒకరిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. సీనియర్లకు, యువతకు మధ్య సమతూకం పాటిస్తూ మంత్రివర్గాన్ని రూపొందించారు. ఇందులో 17 మంది కొత్తవారే కావడం గమనార్హం. ముగ్గురు మహిళలకు చోటు లభించింది. బీసీలు ఎనిమిది మంది, ఎస్సీలు ఇద్దరు, ఎస్టీ ఒకరు, ముస్లిం మైనారిటీల నుంచి ఒకరికి, వైశ్యుల నుంచి ఒకరికి అవకాశం దక్కింది. నలుగురు కాపులు, నలుగురు కమ్మ, ముగ్గురు రెడ్లకు అవకాశమిచ్చారు. తెదేపా నుంచి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రివర్గంలో చేరారు. జనసేన నుంచి పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ మంత్రివర్గంలో చోటు దక్కించు కున్నారు. భాజపా నుంచి సత్యకుమార్ యాదవ్‌కు అవకాశం దక్కింది.




ప్రమాణ స్వీకారం చేసిన వారిలో... పవన్ కల్యాణ్ (జనసేన), నారా లోకేశ్ (తెదేపా), అచ్చెన్నాయుడు (తెదేపా),కొల్లు రవీంద్ర (తెదేపా), . నాదెండ్ల మనోహర్ (జనసేన),పి. నారాయణ (తెదేపా), వంగలపూడి అనిత (తెదేపా), సత్యకుమార్ యాదవ్ (భాజపా),నిమ్మల రామానాయుడు (తెదేపా), ఎన్.ఎమ్.డి ఫరూక్ (తెదేపా), ఆనం రామనారాయణరెడ్డి (తెదేపా), పయ్యావుల కేశవ్ (తెదేపా), అనగాని సత్యప్రసాద్ (తెదేపా),కొలుసు పార్థసారథి (తెదేపా), డోలా బాలవీరాంజనేయస్వామి (తెదేపా),గొట్టిపాటి రవి (తెదేపా), కందుల దుర్గేశ్ (జనసేన), గుమ్మిడి సంధ్యారాణి (తెదేపా), బీసీ జనార్దన్‌రెడ్డి (తెదేపా), టీజీ భరత్ (తెదేపా),ఎస్.సవిత (తెదేపా), వాసంశెట్టి సుభాష్ (తెదేపా), కొండపల్లి శ్రీనివాస్ (తెదేపా), మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి (తెదేపా) ఉన్నారు. ప్రమాణం చేసిన వారంతా తెలుగులోనే దైవసాక్షిగా ప్రమాణాం చేశారు. ఎన్ఎండి ఫరూక్ తెలుగులోనే అల్లా సాక్షిగా ప్రమాణం చేశారు. టిజి భరత్ ఇంగ్లీషులో ప్రమాణం చేశారు. ప్రమాణస్వీకారం అనంతరం ఒక్కొక్కరే ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, ఇతర పెద్దలకు అభివాదం చేశారు. చంద్రబాబు పలువురిని మోడీకి పరిచయం చేశారు. పవన్ కళ్యాణ్ వేదికపై అందరికి అభివాదం చేసి, తన అన్న చిరంజీవికి మాత్రం పాదాభివందనం చేశారు. కార్యక్రమం ముగిసేంతవరకు

# భారీ అగ్నిప్రమాదం

మొదటి పేజీ తరువాయి..

బయటకు దూకడంతో మరణించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరికొందరు పొగ పీల్చడంతో, కాలిన గాయాలతో ఊపిరాడక మరణించారు. ఈ ప్రమాదంలో గాయపడినవారు అదాన్, జాబర్, ముబారక్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రమాదం సంభవించిన భవనంలో ఎక్కువగా తమిళనాడు, కేరళ, ఉత్తర భారత ప్రజలు నివసిస్తున్నారు. కువైట్ అగ్నిప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. "కువైట్ నగరంలో జరిగిన అగ్నిప్రమాదం బాధాకరం.

నా ఆలోచనలు తమ సన్నిహితులను, ప్రియమైన వారిని కోల్పోయిన వారందరిపై ఉన్నాయి. క్షతగాత్రులు కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. కువైట్‌లోని భారత రాయబార కార్యాలయం పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తోంది. బాధితులకు సహాయం చేయడానికి అక్కడి అధికారులతో కలిసి పని చేస్తోంది" అని మోడీ చెప్పారు.

# పేదలు, వయనాడ్ ప్రజలే.. నాకు దేవుళ్లు

మొదటి పేజీ తరువాయి..

వదులుకోవాలో తనకు తప్ప అందరికీ తెలుసని అన్నారు. తను తీసుకునే నిర్ణయంతో రెండు నియోజకవర్గాల ప్రజలు సంతోషంగా ఉండటమే తనకు కావాలని తెలిపారు. ఇక ప్రధాని మోదీపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు కాంగ్రెస్ అగ్రనేత. తాను దురదృష్టవశాత్తు మోదీలా కాకుండా మనిషిని అని.. ప్రధానిలా తనని ఏ దేవుడు గైడ్ చెయ్యడం లేదని అన్నారు. తనకు దేశంలోని పేదలు, వయనాడ్ ప్రజలు దేవుళ్లని తెలిపారు. అందుకే తాను వయనాడ్ ప్రజలకు కట్టుబడి ఉంటానన్నారు. ఇక అయోధ్య, ఉత్తరప్రదేశ్ లో బీజేపీ ఓటమి గురించి రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశం ఆత్మను, ప్రజల ఆలోచనలపై దాడి చేయడం వల్లే బీజేపీ ఓటమి పాలయ్యిందని అన్నారు. మన రాజ్యాంగంలో భారతదేశాన్ని రాష్ట్రాల యూనియన్ అంటారన్నారు రాహుల్. రాష్ట్రాలు, భాషలు, చరిత్ర, సంస్కృతి, మతం, సంప్రదాయాల కలయిక భారతదేశం అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. కాగా ఇటీవలి ముగిసిన ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్ నుంచి పోటీ చేసి తన సమీప సీపీఐ అభ్యర్థి అన్నీ రాజాపై 3 లక్షల 64 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. 2019 ఎన్నికల్లో రాహుల్ గాంధా వయనాడ్ నుంచి పోటీ చేసి 4.3 లక్షల రికార్డు స్థాయి మెజార్టీతో విజయం సాధించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ మెజారిటీపై గాంధీ మాట్లాడారు. కేంద్రంలో ఏర్పడుతున్న ప్రభుత్వం వికలాంగ ప్రభుత్వం అని, ప్రతిపక్షాలు బీజేపీని చావుదెబ్బ కొట్టాయని అన్నారు. ప్రధాని మోదీ తన వైఖరి మార్చుకోవాల్సి ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ప్రతిపక్షాలుగా తాము ప్రజల బాగు కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటామన్నారు.

# రైతుబంధు సంగతేంటి?

మొదటి పేజీ తరువాయి..

ముఖ్యమంత్రి హామీలు నీటి మీది రాతలే అని తేలిపోయింది అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పుడు రైతుభరోసాకు విధి, విధానాలు, ఎన్ని ఎకరాలకు పరిమితం చేయాలి అని మల్లగుల్లాలు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఎందుకు రైతుభరోసాను పరిమితం చేస్తామని, సమీక్ష చేస్తామని చెప్పలేదు..? అని అడిగారు. రైతుభరోసాకు దిక్కు లేదు. కౌలు రైతుల ఊసేలేదు. రైతు కూలీల గురించి పట్టించుకున్న నాథుడు లేడు. వరికి రూ.500 బోనస్ వట్టి బోగస్ అని తేలిపోయింది. ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే రైతుభరోసాను 5 ఎకరాలకో, 10 ఎకరాలకో పరిమితం చేస్తామని విధాన ప్రకటన చేయాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. కేవలం కాలయాపన కోసమే శాసనసభ సమావేశాలు అంటూ ఊదరగొడుతున్నది. ప్రభుత్వానికి ఇచ్చే చిత్తశుద్ధి ఉంటే వెంటనే క్యాబినెట్ భేటీ ఏర్పాటు చేసి రైతుభరోసాపై తీర్మానం చేయాలి. రైతుభీమా ఉంచుతారా..? ఎత్తేస్తారా..? తేల్చిచెప్పాలి. రైతు కూలీలకు రూ.12000, కౌలు రైతులకు రూ.15000 ఇవ్వడంపై స్పష్టతనివ్వాలి. అబద్ధపు హామీలతో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ రాష్ట్ర రైతాంగాన్ని నిలువునా ముంచుతున్నది. ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# టెట్ ఫలితాలు విడుదల

మొదటి పేజీ తరువాయి..

అర్హత సాధించారు. పేపర్-1లో 67.13శాతం.. పేపర్-2లో 34.18శాతం అర్హత సాధించారు. టెట్-2024లో అర్హత సాధించని దరఖాస్తుదారులకు వచ్చే టెట్ కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే వెలుసుబాటు ప్రభుత్వం కల్పించింది. ఇక, టెట్-2024లో అర్హత సాధించిన వారికి ఒకసారి ఉచితంగా డిఎస్సికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. కాగా, గత మార్చి 15వ తేదీన టిజిటెట్ 2024 నోటిఫికేషన్ వెలువడగా.. పేపర్-1కు 99,958 మంది, పేపర్-2కు 1,86,423 మంది దరఖాస్తు చేసుకున్నారు. మే 20వ తేదీన ప్రారంభమైన టెట్ పరీక్షలు జూన్ 2వ తేదీతో ముగిశాయి. పేపర్-1కి 86.03 శాతం మంది, పేపర్-2కి 82.58 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు.పేపర్-1లో 67.13 శాతం మంది, పేపర్-2 లో 34.18 శాతం మంది అర్హత సాధించారు. పేపర్-1లో మొత్తం 85,996 మంది పరీక్ష రాయగా 57,725 మంది క్వాలి÷ అయ్యారు. పేపర్-2కు మొత్తం 1,50,491 మంది పరీక్ష రాయగా.. కేవలం 51,443 మంది మాత్రమే అర్హత సాధించారు. అభ్యర్థులు ఫలితాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు. గత ఏడాది జరిగిన టెట్ పరీక్షలతో పోలిస్తే ఈ ఏడాది పేపర్-1లో ఉత్తీర్ణత శాతం 30.24 శాతం, పేపర్-2లో ఉత్తీర్ణత శాతం 18.88 శాతం పెరిగిందని వెల్లడించారు. అయితే టెట్ దరఖాస్తుదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపశమనం కల్పించింది. సారి టెట్ అర్హత సాధించనివారు వచ్చే టెట్‌కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. అదేవిధంగా టెట్‌లో అర్హత సాధించిన వాళ్లు డీఎస్సీకి ఎలాంటి ఫీజులేకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చింది. ఎన్నికల కోడ్ కారణంగా టెట్-2024 ఫీజును తగ్గించలేకపోయామని ప్రభుత్వం తెలిపింది. అందుకే తదుపరి టెట్, డీఎస్సీ దరఖాస్తుదారులకు ఉపశమనం కల్పించాలని నిర్ణయించినట్లు వెల్లడించింది.

## జీవో 317 పై క్యాబినెట్
# సబ్ కమిటీ సమావేశం

మొదటి పేజీ తరువాయి..

దరఖాస్తులు చేసుకునే ఉద్యోగులకు జూన్ - 14 నుండి జూన్ - 30వ తేదీ వరకు అవకాశం కల్పించడం జరిగింది. ఈ సమావేశంలో వెబ్ సైటు ద్వారా దరఖాస్తులను లోకల్ స్టేటస్ - ఆప్షన్ ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల భార్య/భర్త లకు కూడా ఆప్షన్ ఇవ్వడం జరిగింది . మల్టిపుల్ అప్లికేషన్లు కు దరఖాస్తులకు అవకాశం కల్పించడం జరిగింది. ఆ÷-లనైన్లో దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు రిసిప్ట్ ఇవ్వడం జరుగుతుంది. ఇప్పటివరకు 12 వేల 11 దరఖాస్తులను వెబ్సైట్ ద్వారా స్వీకరించడం జరిగింది. ఈ దరఖాస్తులను రీ - వెరిఫికేషన్ కు అవకాశం కల్పించడం జరిగింది. ఉద్యోగులు ఆ÷-లనైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న తర్వాత ఆ దరఖాస్తు స్టేటస్ ను వారి సెల్ ఫోన్ కు మెసేజ్ ఇవ్వడం జరుగుతుంది.ఈ సబ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు శివశంకర్, రఘునందన్ రావు, జిఏడి అధికారులు పాల్గొన్నారు .

## ఒడిశాలో సీఎంగా
# మోహన్ చరణ మాఝి

మొదటి పేజీ తరువాయి..

తొలిసారి ఎమ్మెల్యే అయిన ప్రవతి పరీదాలు ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. వీరితోపాటు మంత్రులుగా సురేశ్ పుజారి, రబీనారాయణ్ నాయక్, నిత్యానంద గోండ్, కృష్ణ చంద్ర పాత్ర ప్రమాణం చేశారు. గవర్నర్ రఘుబర్‌దాస్ చేతులమీదుగా ఈ కార్యక్రమం జరిగింది. భువనేశ్వర్‌లోని జనతా మైదాన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,పలువురు కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రు లతో పాటు ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ కూడా హాజరయ్యారు. అంతకుముందు తాజా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌తో మోహన్ చరణ్ భేటీ అయ్యారు. నవీన్ నివాస్‌కు వెళ్లిన ఆయన ప్రమాణ స్వీకారానికి హాజరుకావాలని నవీన్‌ను స్వయంగా ఆహ్వానించారు. ఈ క్రమంలోనే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నవీన్ హాజరయ్యారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 78 స్థానాల్లో విజయం సాధించిన భాజపా.. రాష్ట్రంలో తొలిసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తున్న సంగతి తెలిసిందే. ఇదిలాఉంటే, గిరిజన నేత మోహన్ చరణ్ మాఝి రైతు బిడ్డ. ఆయన తండ్రి సెక్యూరిటీ గార్డుగానూ పని చేశారు. 1997 నుంచి 2000 వరకు సర్పంచిగా పనిచేసిన మాఝి.. 2000లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. భాజపా గిరిజన మోర్చాకు ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. న్యాయశాస్త్ర పట్టభద్రుడైన ఆయన... కేంఝర్ అసెంబ్లీ స్థానం నుంచి నాలుగుసార్లు 2000, 2009, 2019, మళ్లీ 2024లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019 నుంచి 2024 వరకూ శాసనసభలో భాజపా సభాపక్ష కార్యదర్శిగా, చీఫ్ విప్‌గా విధులు నిర్వహించారు.

# అక్టోబర్‌లో గ్రూప్-1 మెయిన్స్

మొదటి పేజీ తరువాయి..

ప్రతి పేపర్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈ నెల 9వ తేదీన గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. త్వరలోనే ఫలితాలను విడుదల చేయనున్నారు. మెయిన్స్ పరీక్షల షెడ్యూల్ ఇలావుంది.

అక్టోబర్ 21 జనరల్ ఇంగ్లీష్(క్వాలిఫయింగ్ టెస్ట్)
అక్టోబర్ 22 పేపర్ 1(జనరల్ ఎస్సే)
అక్టోబర్ 23 పేపర్ 2(హిస్టరీ, కల్చర్ అండ్ జియోగ్రఫీ)
అక్టోబర్ 24 పేపర్ 2 (ఇండియన్ సొసైటీ, రాజ్యాంగం అండ్ గవర్నెన్స్)
అక్టోబర్ 25 పేపర్ 4(ఎకానమి అండ్ డెవలప్‌మెంట్)
అక్టోబర్ 26 పేపర్ 5(సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డాటా ఇంటర్‌ప్రిటేషన్)
అక్టోబర్ 27 పేపర్ 6(తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్)

# ఎమ్మెల్యే మల్లారెడ్డిది కాదు

మొదటి పేజీ తరువాయి..

ఈ మేరకు మేడ్చల్ కోర్టుకు నివేదిక అందజేశారు. సైబరాబాద్ పోలీసులకు సర్వే రిపోర్ట్ పంపించారు. కానీ మల్లారెడ్డి మాత్రం దశాబ్ద కాలంగా అది తన భూమి అంటున్నారు. సర్వే నెంబర్ 82లో ఉన్న ల్యాండ్ పై 15 బాధితులు అభ్యంతరం తెలిపేసరికి తతంగం మొత్తం బయటకొచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే హైదరాబాద్ లోని సుచిత్ర ఏరియాలో రూ.వందల కోట్లు విలువ చేసే 2 .10 ఎకరాల భూమిపై వివాదం నడుస్తుండగా, అది మొత్తం తనదేనంటూ మల్లారెడ్డి మే 18న అక్కడ హంగామా చేశారు. తన అల్లుడు రాజశేఖర్ రెడ్డి, అనుచరులతో కలిసి వెళ్లి వివాదాస్పద స్థలంలో ఉన్న ఫెన్సింగ్ ను తొలగించారు. అప్పటికే అక్కడ మరో వర్గం ఉండడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. . పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డితో పాటు మరో వర్గానికి చెందినోళ్లను అదుపులోకి తీసుకున్నారు. కేసులు నమోదు చేశారు. రంగంలోకి రెవెన్యూ శాఖ దిగి విచారణ చేపట్టింది. రెవెన్యూ శాఖ చేసిన దర్యాప్తులో 33 గుంటల భూమి తనదికాదని తేలింది. దీంతో ల్యాండ్ పై ఉన్న మరో వర్గం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మల్లారెడ్డిపై చర్య తీసకోవాలని కోరుతున్నారు.

## ఢిల్లీలో నీటి ట్యాంకర్ల
# మాఫియా

మొదటి పేజీ తరువాయి..

అత్యున్నత న్యాయస్థానం స్పందించింది. ట్యాంకర్ మాఫియా విస్తృతంగా కనిపిస్తోంది. ఆ నీటినంతా ఆ మాఫియా మింగేసింది. నీరు వృథా అవుతోంది. దానిపై మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు. హిమాచల్ ప్రదేశ్ నుంచి వస్తోన్న నీరు ఎటుపోతోంది? ప్రజలు బాధపడుతున్నారు. మీడియాలో ఆ దృశ్యాలను మేం చూస్తున్నాం. వేసవిలో నీటి ఎద్దడి పదేపదే ఎదురవుతుంటే.. వృథాను అరికట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు?' అని ప్రశ్నించింది. కోర్టుముందు ఎందుకు అసత్య ప్రకటనలు చేస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసింది. ప్రభుత్వం చర్యలు తీసుకోలేకపోతే.. ఆ పని పోలీసులకు అప్పగిస్తామని వ్యాఖ్యానించింది. దీనిపై దిల్లీ తరఫు న్యాయవాది కోర్టులో తన వాదన వినిపించారు. నీటి వృథా కట్టడికి తీసుకుంటున్న చర్యలను వెల్లడించిన ఆయన.. వాటిపై ఒక అఫిడవిట్ దాఖలు చేస్తామని చెప్పారు. ఆ దిశగా వెంటనే నివేదికను సమర్పించాలని కోర్టు ఆదేశించింది. తప్పుడు ప్రకటనలు చేస్తున్నారంటూ ఈ సందర్భంగా హిమాచల్ ప్రభుత్వాన్ని కూడా మందలించింది. అలాగే విచారణను గురువారానికి వాయిదా వేసింది. హరియాణా, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ వంటి పొరుగు రాష్ట్రాల నుంచి అదనంగా నీరు అందించాలని కోరుతూ దిల్లీ ప్రభుత్వం కొద్దిరోజుల క్రితం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హీట్‌వేవ్ కారణంగా కొద్దికాలంగా రాష్ట్రంలో నీటి డిమాండ్ గణనీయంగా పెరిగిందని తన పిటిషన్‌లో పేర్కొంది. హరియాణా, యూపీ, హిమాచల్‌తో సహా ఇతర రాష్ట్రాల నుంచి ఒక నెల పాటు అదనపు నీటిని విడుదల చేయాలని న్యాయస్థానాన్ని కోరింది. రాష్ట్రం నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న వేళ దిల్లీలో నిర్మాణ ప్రదేశాల్లో నీటి వినియోగం, వాహనాలను కడగడం వంటి వాటిపై ప్రభుత్వం నిషేధించింది. నీటిని వృథా చేసిన వారికి రూ.2,000 జరిమానా విధిస్తామని పేర్కొంది.

# నేడు ఇటలీ పర్యటనకు ప్రధాని మోడీ

మొదటి పేజీ తరువాయి..

ఇటలీలోని అపులియా ప్రాంతంలోని జి7 సదస్సు జరనుంది. ఈ పర్యటనలో భారత్, ఇటలీ మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై కూడా చర్చించనున్నట్లు ఇటలీలోని భారత రాయబారి వాణీ రావు తెలిపారు. జి7 సదస్సుకు ప్రధాని మోదీతో పాటు అమెరికా, ఫ్రాన్స్, జపాన్, కెనడా, బ్రిటన్, జర్మనీ దేశాల నేతలు హాజరుకానున్నారు. జూన్ 13,14 తేదీల్లో గ్రూప్ ఆఫ్ సెవెన్ సమావేశానికి భారత్ ప్రధాని హోదాలో మోదీ హాజరుకానున్నారు. లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచిన తర్వాత జార్జియా మెలోని మోదీకి అభినందనలు తెలిపారు. ఉ7 సమ్మిట్ 2024 జూన్ 13 నుంచి15 తేదీలలో అపులియాలోని బోర్గో ఎగ్నాజియాలో నిర్వహిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో, బ్రిటన్ ప్రధాని రిషి సునక్, ఫ్రాన్స్‌కు చెందిన ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, జపాన్‌కు చెందిన ఫ్యూమియో కిషిసా మరియు జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలుస్తోంది.






టైమ్ టుడే
The New Generation Telugu Daily
గురువారం 13 జూన్ 2024

# మేడ్చల్

## రికార్డు రూమ్‌ను ప్రారంభించిన కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే న్యూస్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ గ్రౌండ్ ఫ్లోర్ లోఏర్పాటు చేసిన రికార్డు రూమ్ ను కలెక్టర్ గౌతమ్ రిబ్బన్ కట్టింగ్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రికార్డు రూమ్ లో రెవిన్యూ సెక్షన్ ల కు సంబంధించిన ఫైల్స్ అన్ని రికార్డ్ రూమ్ లో భద్రపరచడం జరుగుతుందన్నారు. ఏ బి సి డి ఇ ఎఫ్ అండ్ జి మరియు లా ఆఫీస్ , ఎస్ డి సి ఎల్ ఏ, యు ఎల్ సీ అన్ని విభాగాలకు సంబంధించిన ఫైల్స్ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామ్మోహన్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



బడి-బాట కార్యక్రమాన్ని ప్రారంభంచిన
ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

ఉప్పల్ (టైమ్ టుడే ): తెలంగాణ ప్రభుత్వం ప్రతి యేడు నిర్వహించే బడి బాట కార్యక్రమంలో భాగంగా మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ తిరుమల నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి విద్యార్థులకు అందరికీ నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. ఇందులో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు అలాగే స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్, నరసింహ, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు

పాల్గొన్నారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

**బడిబాటతో ప్రభుత్వం పాఠశాలలకు పునరుత్తేజం**
**ఆంగ్ల, డిజిటల్ బోధనలతో ప్రపంచంతో పోటీ**
**పీర్జాదిగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ**




పీర్జాదిగూడ (టైమ్‌టుడే): ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తూ, ఆంగ్ల డిజిటల్ బోధనలో ప్రపంచంతో పోటీ పడుతుందని, బడిబాట కార్యక్రమంతో పాఠశాలలకు పునరుత్తేజం పొందుతున్నాయని మేయర్ జక్క వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు వేసవి సెలవుల అనంతరం బుధవారం నుంచి పాఠ శాలలు పునఃప్రారంభం కానున్న సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల యందు విద్యార్థిని,విద్యార్థులకు మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం పాఠశాలను బలోపేతం చేయడం కొరకు ప్రత్యేక నిధులు కేటాయించి అదనపు తరగతి గదుల నిర్మాణం,డిజిటల్ క్లాస్ రూమ్స్, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్,డ్రింకింగ్ వాటర్, ఆంగ్లంలో భోదన, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, కంప్యూటర్ విద్య మొదలైన అనేక సదుపాయలు కల్పించడం ద్వారా ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడంతో పాటు ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా మెరుగైన ఉత్తమ ఫలితాలు లభించాయన్నారు.గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల స్ఫూర్తితో నేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి పాఠశాలల్లో చేర్పించడం ద్వారా జరిగే ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుంది. ఈ అవకాశన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండటంతో విద్యార్థుల కొరకు అవసరమైతే విద్యా వాలంటీర్లను నియమించే బాధ్యత తీసుకుంటామని అలాగే స్వీపింగ్, పారిశుధ్య నిర్వహణ కొరకు ప్రత్యేకంగా మున్సిపల్ సిబ్బందిని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, బచ్చరాజు,కౌడే పోచయ్య, మధు సూదన్ రెడ్డి, ఏంపల్ల ఆనంత రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీర్ఎస్ నగర అధ్యక్షులు బండారి రవీందర్, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, కుర్ర శ్రీకాంత్ గౌడ్, అలవాల దేవేందర్ గౌడ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భా లో
# పా డ్డి

మేయర్ జక్క

## ప్రైవేట్ స్కూళ్లలో ఫీజు
# నియంత్రణ చట్టం చేయాలి



ఘట్కేసర్(టైమ్‌టుడే): మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంఈఓ శశిధర్ తో కలిసి రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రైవేట్ పాఠశాలలో జరుగుతున్న అక్రమ ఫీజు వసూళ్లపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల వసతులను మరియు ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ లు జరపాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రైవేట్ పాఠశాలలలో ఫీజు నియంత్రణ చట్టం చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో విద్యను వ్యాపారంగా చేశారని మండిపడ్డారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి ప్రైవేట్ పాఠశాల ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్రే జంగమ్మ, కో ఆప్షన్ సభ్యులు ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.